బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలి..

- కేసీఆర్ ఆధ్వర్యంలో బడుగుబలహీన వర్గాల సంక్షేమం
- గురుకులాలతో అత్యుత్తమ విద్య
- ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 5, ప్రభాతవార్త: బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపడాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్, మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనే దేశాలలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తమ ప్రాణాలను ఫణంగాపెట్టి విద్య,వైద్యంతోపాటు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందిరికీ అందించాలని ఉద్దేశంలో రిజర్వేషన్ వ్యవస్థను తీసుకొచ్చిన ప్రముఖుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, సాహూ మహరాజ్ ఉన్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా జగ్జీవన్‌రామ్ మంత్రిగా, రాజకీయవేత్తగా దేశంలో పెను మార్పులకు నాంది పలికారన్నారు. రిజర్వేషన్ వల్ల రాజ్యాంగ హక్కులు పొందిన ప్రతి ఒక్కరూ సమాజంలో పీడిత వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. సమాజంలో అందరూ సమానంగా ఉండేందుకు అంబేద్కర్ కృషి చేశారని, సమాజం జాగృతం అయినప్పుడు అది సాధ్యపడుతుందన్నారు. దళితుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగులు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని తెలిపారు. దళితులకు దళితబంధు పథకం కింద రూ.10లక్షలు అందజేస్తున్నామని, నిరంతరంగా కొనసాగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హాస్టళ్లు, గురుకులాలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ సీతారామారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డీడీ పాండు, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, వివిధ దళిత సంఘాలు, ఉద్యోగ సంఘాల నేతలు, నాయకులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్, ఎస్పీ

బీఆర్ఎస్.. రైతు సంక్షేమ రాజ్యం..

- కరెంట్, నీళ్లు, పెట్టుబడి సాయంతో పండులా వ్యవసాయం
- పాలమూరు ప్రాజెక్టుపై కేసులు వేసిన దుర్మార్గులు కాంగ్రెస్ నాయకులుజ
- మతం, దేవుడిపై బీజేపీ చిల్లర రాజకీయాలు
- నసరుల్లాబాద్‌లో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: చెరువులకు మరమ్మతు చేసి, కాలువల ద్వారా నీళ్లు నింపి, నిరంతర ఉచిత విద్యుత్ అందజేసి, పెంట పెట్టుబడి సాయం అందించి రైతును రాజు చేసిన ఘన సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలపరిధిలోని నసరుల్లాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే బుధవారం పర్యటించారు. సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ జన్మదిన వేడుక సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసిన తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేదికను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు అడ్డుకునేందుకు కేసులు వేసిన నీచపు చరిత్ర కాంగ్రెస్ నాయకులదన్నారు. కులం, మతం, దేవుడి పేరిట రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకొనే బీజేపీ నాయకులను ప్రజలే తరిమికొట్టాలని, యువత వారి మాయలో పడి మోసపోవద్దన్నారు. టీఎస్‌పీఎస్సీ, టెన్త్ పరీక్షల క్వశ్చన్ పేపర్ లీకేజీలు చేసింది బండి సంజయ్ అనుచరులే అని పక్కా సమాచారంతోనే పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. లీకులు చేసేది వాళ్లే మళ్లీ జనాలను మభ్యపెడుతూ మోసం చేసేందుకు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. నసరుల్లాబాద్ చుట్టూ పచ్చని పొలాలు, చెరువుల నిండా నీళ్లతో వానకాలాన్ని తలపిస్తున్నదన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరందిస్తామన్నారు.

రైతుబీమాతో భరోసా.. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి ఏదైనా ప్రమాద వశాత్తు రైతు చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడొద్దని రైతుబీమా తీసుకొచ్చారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నసరుల్లాబాద్‌కు చెందిన రైతు రాములు మృతిచెందగా ఆయన భార్య తిరుపతమ్మకు రూ.5లక్షల రైతుబీమా చెక్కుల అందజేశారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్, నాయకులు కురుమూర్తి, నాగిరెడ్డి, బీకేఆర్, కాట్రపల్లి లక్ష్మయ్య, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్ పాల్గొన్నారు.

రైతు వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి..

విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్,ఏప్రిల్ 05 ప్రభాతవార్త : విద్యార్థుల జీవితాలతో బిజెపి చెలగాటమాడుతోందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి పిల్లలతో క్షుద్ర రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. బాలల భవిష్యత్తుతో ఎవరైనా ఆడుకుంటూరా అని ప్రశ్నించారు. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలని అన్నారు. కానీ ఇవాళ పిల్లల జీవితాలతో బిజెపి పార్టీ చెలగాటమాడుతోందని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయంగా కొట్లాడడం చేతగాక దిక్కుమాలిన, దిగజారుడు రాజకీయాలకు బిజెపి పాల్పడుతోందని విమర్శించారు. పట్టపగలు బండి సంజయ్, బిజెపి పార్టీ స్పష్టంగా దొరికిపోయినప్పటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. పిల్లల జీవితాలను తాకట్టు పెట్టే రాజకీయాలు అవసరమాఅని బిజెపి నేతలపై మండిపడ్డారు. ఏ ప్రభుత్వంపైనా భవిష్యత్తు తరాల కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని కేంద్రంలో బిజెపి ఉందన్నారు. మనం భవిష్యత్తు తరాల కోసం పని చేయాలని కాని రాజకీయాల కోసం భవిష్యత్తు తరాల జీవితాలతో ఆడుకోవడం సమంజసం కాదన్నారు. ఇదంతా రాష్ట్ర, దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మధ్యాహ్నమేమో పేపర్ లీకైందని బిజెపి నాయకులు ధర్నా చేశారు. సాయంత్రమేమో ధర్నా చేసి పేపర్ లీకేజీకి బాధ్యులై అరెస్టయిన వారిని విడుదల చేయాలని అదే బిజెపి చేసిందన్నారు. దీన్ని బట్టి అరెస్టు అయింది పక్కా బిజెపి దొంగ.. బిజెపి నాయకుడు, బిజెపి కార్యకర్త అని అర్థమవుతోందని అన్నారు. మీరే పథకం ప్రకారం లీకేజీలకు పాల్పడుతూ దాన్ని సోషల్ మీడియాలోప్రచారం చేస్తూ రాజకీయంగా వాడుకుని మామీద బురద జల్లే ప్రయత్నం చేశారన్నారు. పసిపిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. పదవ తరగతి పిల్లలకు, తల్లిదండ్రులకు ఎక్కడా ప్రశ్నాపత్రం లీకవ్వలేదు. ఇదంతా బిజెపి కుట్రని ఈ కుట్రలో మనం ఎవరం పడొద్దని, పిల్లలు బాగా చదువుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఘనంగా యువనేత ప్రణీల్‌చందర్ జన్మదినం..

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ జన్మదిన వేడుల ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసి వేడుకలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ప్రణీల్‌చందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున డప్పుల మోతల మధ్య నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ప్రణీల్‌చందర్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

శ్రీ లోకమాసందు జాతర ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

మద్దూరు,ఏప్రిల్ 05 ప్రభాతవార్త : తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో బావోజీ జాతర ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డిలు కలిసి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. జాతరలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని చెప్పారు. జాతరలో విద్యుత్ దీపాలు, రోడ్లు, నీటి ట్యాంక్‌లకు సంబంధించిన ఏర్పాట్లను అదేవిధంగా స్నానపు గదులను పరిశీలించారు. జాతరకు వచ్చి పోయే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తర్వాత జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

సీజ్ చేసిన ఆగలే..!

- వనపర్తిలో మరోసారి పట్టుబడ్డ ఘరానా రేషన్ దొంగ..
- 2నెలల వ్యవధిలో రెండుసార్లు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..
- సీజ్ చేసిన మిల్లులో అధికారుల కళ్లుగప్పి రేషన్ దందా..
- వనపర్తి కి చెందిన ఎమ్ఎస్ ఆశీశ్ ట్రేడర్స్ పేరుతో సివిల్ సప్లై గోదాంకు అక్రమంగా తరలింపు..
- 190 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు..
- వాసవి ట్రేడర్స్ రైస్‌మిల్లుపై మరోసారి కేసు నమోదు.. మిల్లును సీజ్ చేసిన డీఎస్ఓ..
- వాసవి రైస్ మిల్లులో లభ్యమైన ఆశీశ్ ట్రేడర్స్ రైస్ మిల్లు స్టిక్కర్లు..
- రెండు మిల్లులపై మరోసారి 6-ఎ కేసు నమోదు చేసే అవకాశం..
- పోలీస్ స్టేషన్ కు రేషన్ బియ్యం డీసీఎంను తరలించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు..

గతంలో వాసవి రైస్ మిల్లులో రేషన్ బియ్యం లారీ

వాసవి రైస్ మిల్లు దగ్గర విచారణ జరుపుతున్న డీఎస్ఓ

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా నడిబొడ్డున గల ఒక రైస్ మిల్లు రేషన్ బియ్యం అక్రమ దందాకు అడ్డాగా మారింది. వరుసగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్న అక్రమ రేషన్ దందాకు రుచిమరిగిన వ్యాపారి భానూరి నాగేంద్రం రేషన్ దందాను మాత్రం వదులుకోవడం లేదు. గత రెండు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ లోని గంటసాల పట్టణంలోని లక్ష్మీ ట్రేడర్స్ మిల్లు నుండి ఏపీ33 యుడీ3599 గల లారీ లో 580బస్తాల పీడీఎస్ రైస్ ను అక్రమంగా రవాణా చేసి వనపర్తి పట్టణంలోని వాసవి రైస్‌మిల్లులో దించుతుండగా వనపర్తి టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని బియ్యాన్ని, లారీ ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అయినప్పటికీ రైస్ మిల్లు యజమాని బానూరి నాగేంద్రం రేషన్ దందాను వదులుకోలేదు. ఒక అడుగు ముందుకేసి అధికారులు రెండు నెలల క్రితం సీజ్ చేసిన మిల్లును ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా అధికారుల కళ్లుగప్పి మిల్లును ఓపెన్ చేసి అందులో మళ్లీ ఎదావిధిగా రేషన్ దందాను నిర్వహిస్తున్నాడు. దీంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న వనపర్తి టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం మళ్లీ దాడులు చేసి ఏపీ22టీఎ5464 నెంబర్ గల డీసీఎం లో అక్రమంగా తరలించి వాసవి రైస్ మిల్లులో ఆశీశ్ రైస్ మిల్లు పేరుతో స్టిక్కర్లు కలిగి ఉన్న డీసీఎం ను స్వాదీనం చేసుకొని అందులోని 190 బస్తాల్లోని 98.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని డీఎస్ఓ సుదర్శన్ కు అప్పగించారు. దీంతో ఆయన పంచనామా నిర్వహించి మిల్లులో ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీసుల కస్టడీకి డీసీఎం ను అప్పగించారు. ఎమ్ఎస్ ఆశీశ్ ట్రేడర్స్ సర్వే నెంబర్ 1010/ఎ పాన్‌గల్ రోడ్డు వనపర్తి పేరుకు సంబందించిన సీఎమ్ ఆర్ స్టిక్కర్లు లభించడం వెనక రేషన్ బియ్యాన్ని వాసవి రైస్ మిల్లులో ప్రజల నుండి కొనుగోలు చేసి ఆశీశ్ రైస్ మిల్లు పేరుతో సీఎమ్ ఆర్ గోదాంకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో పలుమార్లు ఆశీశ్ రైస్ మిల్లు పేరుతో సీఎమ్ ఆర్ కు వాసవి రైస్ మిల్లు నుండి పంపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా సివిల్ సప్లై, ఎన్ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ పోలీసుల కళ్లుగప్పి పట్టణంలోని వివిధ రేషన్ దుకాణాలు, చోటామోటా రేషన్ వ్యాపారుల నుండి రీసైక్లింగ్ బియ్యాన్ని కొనుగోలు చేసి కొంతమంది ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకున్న వారి మిల్లుల పేర్లమీద రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై గోదాంలకు తరలిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. గతంలో పలు పర్యాయాలు ఈ మిల్లుపై కేసులు నమోదు అయినప్పటికీ ఈ అక్రమ దందా ఆగడంలేదు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే దాదాపు వందల కొదీంద బస్తాల రేషన్ బియ్యం పట్టుపడడం వెనక కొందరి అధికారుల అండదండలు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పట్టుబడిన రైస్ మిల్లులో పలు పర్యాయాలు రేషన్ బియ్యంతో లారీ, డీసీఎం లు రెడ్‌హ్యాండెడ్ గా దొరికినప్పటికీ రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం ఆగడం లేదు. బుధవారం సెలవు ఉండడంతో పోలీసుల కస్టడీకి రేషన్ బియ్యం డీసీఎం ను అప్పగించారు. ఈ దాడుల్లో వనపర్తి రెండో ఎస్సై రాము, హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి రెడ్డి, డీఎస్ఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆశీశ్ రైస్ మిల్లు స్టిక్కర్లను పరిశీలిస్తున్న పోలీసులు

బుధవారం పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం డీసీఎం

వాసవి రైస్‌మిల్లులో లభించిన ఆశీశ్ రైస్ మిల్లు స్టిక్కర్లు

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపడాలి..

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్116వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఐడీఓసీ కార్యాలయంలో జ్యోతిని వెలిగించి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దూర దృష్టితో ఆనాడే జగ్ జీవన్ రామ్ రైతు ప్రయోజన పనులు చేశారన్నారు. 1946లో కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన సమయంలో కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. బాబు జగ్జీవన్ సస్య విప్లవం చేశారన్నారు. జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువ అవార్డులు రావడం పట్ల ఆయన ప్రశంసించారు. ప్రతి ఒక్కరు చదువు కుంటేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ మహనీయులను మనం అనుసరించి వారి ఆశయాలను పాటించాలన్నారు. నేటికీ రిజర్వేషన్ల ప్రకారంగానే పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ,దువుకుంటేనే బాగుపడతారని అన్నారు. నాలుగు గంటలు అభివృద్ధి పనులపై చదవాలని సూచించారు. దేశ సేవ చేయాలంటే మహనీయులను గుర్తు చేసుకోవాలని అన్నారు. నేడు రాష్ట్రంలో అనేక పథకాలు అమలులో ఉన్నాయని ప్రతి పేదవాడికి చేరతాయని తెలిపారు. ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ దేశ సేవ చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వ్యవసాయపరంగా జగ్జీవన్ రామ్ గ్రీన్ రెవల్యూషన్ తీసుకువచ్చారని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎస్సీ సంక్షేమ అభివృద్ధిశాఖ అధికారి నుషిత తోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, వెంకట్‌రాములు, ఎర్రవల్లి భాస్కర్, కోళ్ల వెంకటేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

సంఘ సంస్కర్త డా.బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు..

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 05 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్ సర్కిల్ లోని మాజీ ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్‌లు డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త,రాజకీయవేత్త, బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు.భారత పార్లమెంట్‌లో 40ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామేశ్వరమ్మ, కురుమన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రాంకు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 5, ప్రభాతవార్త: పీడిత దళిత కోసం శ్రమించిన సంస్కరణ యోధుడు జగ్జీవన్‌రామ్ అని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని, చదువుకు దూరమై దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న పీడిత వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కులనిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో విశేషంగా పాల్గొన్న గొప్పవ్యక్తి అన్నారు. దేశంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల హక్కుల కోసం తీవ్రంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సంజీవ్‌ముదిరాజ్, పార్టీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, మహిళా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వసంతరాఘవేంద్రరాజు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, అనిమధుసూదన్‌రెడ్డి, జహీర్ అక్తర్, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజుయాదవ్, సాయిబాబా పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిఎంఆర్, నాయకులు

విద్యార్థులు బాబు జగ్జీవన్‌రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన బాబు జగ్జీవన్‌రామ్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రధాత అని జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఉదయం షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ, జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు జట్టి ధర్మరాజు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకులకు జెడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎస్పీ.కె.మనోహర్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్‌లతో పాటు కుల సంఘాల నాయకులతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గంలో జన్మించి పట్టుదల కృషితో చదువుకొని 50 సంవత్సరాల పాటు మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌గా కొనసాగారని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాస్తే దానిని సజావుగా అమలు చేసేందుకు జగ్జీవన్ రామ్ కృషి చేశారని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఏదైనా ఒక జాతి అభ్యున్నతికి కృషి చేయాలంటే తాను చెప్పినది అందరు పాటించే విధంగా ముందుగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించాలన్నారు. అలాంటి కోవకు చెందిన వారే బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ముఖ్యంగా నేటి విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకొని తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఏప్రిల్ నెల మహానీయులు పుట్టిన నెల అని, బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ వంటి మహానీయులు జన్మించారని జిల్లా ఎస్పీ కె.మనోహర్ పేర్కొన్నారు. మహానీయుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రాంలాల్, సంఘ నాయ

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత..

కల్వకుర్తి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన టి. లక్ష్మారెడ్డికి మంజూరైన రూ.1లక్ష, జేపీనగర్‌కు చెందిన దశరథ్‌కు మంజూరైన రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిటవరమన్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారని, సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎక్స్‌క్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ రెడ్డిని ఎమ్మెల్సీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా వెల్దండ మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి వెంకటమ్మను ఆసుపత్రిలో పరామర్శించి ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

మద్దూరు, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌ని అర్థరాత్రి అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మండలంలోని భూనీడ్ గ్రామ పంచాయతీలో బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు హన్మంత్‌రెడ్డి మాటాడుతూ ఒక బిజెపి ఎంపిని కారణం లేకుండా ఇంటికి వెళ్లి అర్థరాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తం పేపర్ లీక్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఒక్క పరీక్ష కూడా లీక్ చేయకుండా నిర్వహించలేని అసమర్థ పరిపాలన అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి పోలీస్ వ్యవస్థ వెన్నముక లేనివిధంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ కావలి శేఖర్, సోషల్ మీడియా ఇంఛార్జి కుమ్మరి వెంకట్, గ్రామ అధ్యక్షులు నర్సింలుగౌడ్, రవిసింగ్, కమ్మరి శివ, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

కల్వకుర్తి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌దేవాలయంలో ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం, పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

వెల్దండ, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: క్రీడాకారులు వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులను పరిచేయం చేసుకొని క్రికెట్ పోటీలను వరప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత శిక్షణ పొంది క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో జయంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, యాదగిరి, సుఖజీవన్‌రెడ్డితో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

బండి సంజయ్ అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

వెల్దండ, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీజేపీ మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి అన్నారు. బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా మండల బీజేపీ నాయకులు ఆందోళన కార్యక్రమాలకు పాల్పడుతారని ముందస్తు చర్యలో భాగంగా పోలీసులు మండల బీజేపీ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు, ప్రశ్న పత్రాల లీకేజీలతో రాష్ట్ర నిరుద్యోగుల జీవితాలను నాశనం చేస్తున్న బీఆర్ఎస్ నియంతృత్వ పాలన నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న బండి సంజయ్‌ను అర్ధరాత్రి నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై బీజేపీ నాయకులను విడుదల చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుర్మిద్ద యాదగిరి, జంగయ్యయాదవ్, జూలూరి బాలస్వామి, దువ్వాసి రామస్వామి, రాములు, చక్రవర్తి, కంటం రవి, మట్ట విష్ణుగౌడ్, మల్లేష్, రామకృష్ణ, మహేష్, ఆనంద్, శ్రీశైలం, శివ, జంగయ్య, అనిల్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ప్రశ్న పత్రాల లీకేజీ కుట్ర బీజేపీదే...

వెల్దండ, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రశ్న పత్రాల లీకేజీ కుట్ర బీజేపీ నాయకులదేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొలేకనే ఇంత నీచానికి దిగజారుతుందని, పక్కా పథకం ప్రకారం 10వ తరగతి తెలుగు, హిందీ ప్రశ్న పత్రాలను లీక్ చేసి సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని బదునాం చేసేందుకు బీజేపీ పార్టీ నాయకులు కుతంత్రాలు చేస్తున్నారని, పేపర్ లీకేజీల వ్యవహారంలో ఆధారాలతో సహా బయట పడుతున్నాయని, రాజకీయ ప్రయోజనాల కోసం లబ్ది పొందేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతుందని, ఇటువంటి చర్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనునాయక్, గణేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఉట్టిపడుతున్న గోపన్‌పల్లి యువకుడి దైవభక్తి

-నేడు ఇంటింటికి హనుమాన్ జెండాల పంపిణీ చేయనున్న రాజవర్ధన్‌రెడ్డి

దేవరకద్ర, ఎప్రిల్ 05 ప్రభాతవార్త: ఆ యువకుడికి చాలా దైవభక్తి..అందరూ బాగుండాలి..అందులో నేనుండాలి అన్నదే ఆ యువకుడి నినాదం..అందరూ దైవభక్తిని పెంపొందించుకోవాలన్నదే ఆయన ఉద్దేశ్యం..అందులో భాగంగానే గురువారం జరిగే హనుమాన్ జయంతి రోజు తన గ్రామంలో ఇంటింటికి హనుమాన్ జెండాలను పంపిణీ చేయాలని నిర్ణయించుకొన్నాడు...ఆయనే దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామానికి చెందిన జి.రాజవర్ధన్‌రెడ్డి. గోపన్‌పల్లిలోని రాంరెడ్డి, నిర్మలమ్మ దంపతులకు రాజవర్ధన్‌రెడ్డి రెండవ మగ సంతానం. బిటెక్ డిప్లోమా చేసిన రాజవర్ధన్‌రెడ్డి గత కొన్నేళ్ళుగా హైద్రాబాద్‌కు వెళ్ళి అక్కడ కాం ట్రాక్టర్‌గా పని చేస్తున్నారు. అయితే తనలో ఉన్న దైవభక్తి కారణంగా హనుమాన్ జయంతి రోజు తన గ్రామంలో ఇంటింటికి హనుమాన్ జెండాలను పంపిణీ చేయాలని నిర్ణయించుకొన్నారు. అందులో భాగంగానే దాదాపు 600 హనుమాన్ జెండాలను తన సొంత డబ్బులతో ప్రింటింగ్ చేయించారు. వాటిని హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో పంపిణీ చేయాలని నిర్ణయించుకొన్నాడు. దైవభక్తితో రాజవర్ధన్‌రెడ్డి తీసుకొన్న ఆ నిర్ణయాన్ని అందరూ హర్షిస్తున్నారు. గ్రామస్థులు అయనను అభినందిస్తున్నారు. దైవభక్తి తోనే తాను గ్రామంలో ఇంటింటికి హనుమాన్ జెండాల పంపిణీ చేస్తున్నట్లు రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు.

దేవరకద్రలో మారుమోగిన అయ్యప్పస్వామి శరణుఘోష..

-ఘనంగా అయ్యప్పస్వామి జన్మనక్షత్ర పర్వదిన పూజ

దేవరకద్రలో పూజకు హాజరైన భక్తులు

దేవరకద్రలో పూజకు హాజరైన భక్తులు

దేవరకద్ర, ఎప్రిల్05 ప్రభాతవార్త: దేవరకద్రలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్ర పర్వదిన పూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. గురుస్వామి కరణంరాజుస్వామి, పూజారి సంజీవచారిల ఆధ్వర ంలో ఈ పూజా కార్యక్రమాన్ని పట్టణప్రజలు నిర్వహించారు. అభిషే కప్రియుడైన అయ్యప్పస్వామి పూజలో తేనె, పెరుగు, పంచామృతం, కుంకుమ, పసుపు, చక్కెర, పాలు, నెయ్యి ఈ విదంగా వివిద వస్తువులతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దీంతో అయ్యప్ప స్వామి శరణుఘోషతో పూజా ప్రాంతం మారుమోగిపోయింది. భక్తులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. స్వామి వారి దైవగీతాలు అలపిస్తూ అయ్యప్పస్వాములు పూజలో లీనమై తన్మయ ం చెందారు. పూజా మండపాన్ని శోభాయమానంగా అలంకరించారు. దీంతో భక్తులు ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు. అనంతరం స్వామివారి 18 పడిమెట్లను కూడ వివిద రకాల పూలతోపాటు పండ్లతో అలంకరించి ఈ పూజను అషేశ భక్తజనావళి తిలకిస్తుండగా, అయ్యప్పభక్తుల హరినామశ్చరణల మద్యనిర్వ హించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీఅధ్యక్షుడు కుర్వకెంగూరి శ్రీకాంత్‌యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరుబాల్‌రాజ్, బాలస్వామి, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, నాయకులు కొండగోవర్ధన్‌రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, శివానంద్, దొబ్బలిఅంజనేయులు, బీసుశ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ, మున్నూరు సుధాకర్, యుగేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, చిన్న, మహేందర్, సతీష్, నవీన్‌లతో పాటు పట్టణంలో అయ్యప్పమాలలుధరించే అయ్యప్పస్వాములు, అయ్యప్ప సేవాసమాజం సభ్యులు, మహిళలు, యువకులు ఈ పూజాకార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమాన్ని ని ర్వహించారు. పూజసందర్భంగా అయ్యప్పస్వామివిగ్రహానికి వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ముస్తాబు చేశారు.

దేవతామూర్తులకు పూజలు..

దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో కొలువుదీరిన దేవతామూర్తులందరికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి జన్మనక్షత్ర పర్వదిన పూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు వివిధ రకాల పూలతో అలంకరించారు. అలాగే వివిధ అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా బాబుజగ్జీవన్‌రావు జయంతి వేడుకలు..

నివాళులు అర్పిస్తున్న నాయకులు

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎస్పీ

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

దేవరకద్ర, ఎప్రిల్04 ప్రభాతవార్త: దేవరకద్రలో బుధవారం బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు అధ్వర్యంలో ఈ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుజగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, చంద్రయ్యశెట్టి, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, నాయకులు కొండ గోవర్ధన్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ, మున్నూరు సుధాకర్, యుగేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రంజిత్, బాల్‌రాజ్, రాములు, శ్రీను, ఇంద్రరాజు, రామంజ, అంబుద్కర్ గోపి రఘు, హుసేన్, బిక్షపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎస్పీ

గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జిల్లా ఎస్పీ కె. సృజన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్రసమరయోధుడు, గొప్పసంఘ సంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలందించారని అన్నారు. ఆత్మ విశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని, విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా గాంధీతో కలిసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మొదటి మంత్రి వర్గంలో స్థానం సంపాదించి దేశానికి సేవలందించారన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగ స్వామి, సాయుధదళ డీఎస్పీ ఇమ్మానియేల్, కార్యాలయ ఏఓ సతీష్‌కుమార్ ఎస్బీఇన్స్‌పెక్టర్ శివకుమార్, ఆర్ఐ నాగేష్, ఎస్సైలు రజిత, జి. రజిత, వెంకటయ్య, డిసిఆర్బీ, ఎస్బీ, ఐటిసిబ్బంది, కార్యాలయసిబ్బంది తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

కోయిల్‌కొండ, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బి. కృష్ణ అధ్యక్షతన బుధవారం ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవ్‌రామ్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శశికళ భీంరెడ్డి, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, సర్పంచ్ సత్యమ్మ నాగన్న, మండల తహసిల్దార్ ప్రేమ్‌రాజ్, ఎంపిడిఓ జయరాం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గౌస్ రమేష్, ఆంజనేయులు, బండి నాగరాజు, గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

గండీడ్, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని రాములు అడ్వకేట్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి యువతకు జగ్జీవన్‌రామ్ అంటే ఎవరో వివేకానంద అంటే ఎవరో, అంబేద్కర్ అంటే ఎవరో , జ్యోతిరావుపూలె అంటే ఎవరో, శివాజీ అంటే ఎవరో తెలియని వారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పి. నరసింహారావు పార్టీఅధ్యక్షులు, సర్పంచ్‌లు ఎ. జితెందర్‌రెడ్డి, పి. ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి బాలయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం. ఆశన్న, మాజీఎంపిటిసి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్‌కుమార్, కుందేటి కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి బాలరెడ్డి, మొగులయ్యగౌడ్, వి. జనార్ధన్‌రెడ్డి, అనిమిరెడ్డి, డి. సురేష్, కృష్ణ, సి. బసన్న, అశోక్, ఎస్‌బి నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

మహ్మదాబాద్, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి బుధవారం జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు రాములు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ రక్షణశాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా, కార్మికశాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా ఉప ప్రధానిగా భారతదేశానికి ఎనలేని సేవ చేసిన మహనీయుడు రాజ్యాంగ రచనలోనూ అంబేద్కర్‌కు సూచనలు చేసిన మహనీయుడు మాజీ ఎంపిపి శాంతిరంగ్య మాట్లాడుతూ నేటి యువత రాజకీయ నాయకులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం రాజేశ్వర్, జిహెచ్ఎం ఆర్. జనార్ధన్, గ్రామ సెక్రెటరీ రాఘవేందర్‌రెడ్డి, ఉమ్మడి గండీడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్‌కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్, బిజెపి నాయకులు వేణుగౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ రహీం, వాసవిక్లబ్ ఉపాధ్యక్షులు అనంతయ్యగుప్తా, వెంకటయ్య, టీచర్ బండకాడి విష్ణువర్ధన్‌రెడ్డి, బంగంపేట మాజీ సర్పంచ్ దశరథ్‌గౌడ్, సలీం, యూత్ మెంబర్స్ శేఖర్‌సాయి, భరత్, మహేందర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శనీయం: జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ

మక్తల్, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డా. బాబు జగ్జీవన్‌రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉపప్రధాని డా. బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్పవ్యక్తి డా. బాబు జగ్జీవన్‌రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరు ఆయన ఆశయాల కోసం పాటుపడాలన్నారు. మహనీయుల త్యాగాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే ఉద్దశంతో ప్రతి పాఠశాలకు ఏప్రిల్ 14వ తేదీ రోజు డా.బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ప్రోత్సాహక బహుమతిని స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి, ఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి హరనాథ్‌రెడ్డి, డీఎస్పీ డిఓ కన్యాకుమారి, ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు వివిధ కులసంఘాలకు చెందిన నాయకులు, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రౌడీ బ్రదర్స్ ఆటలు సాగనివ్వం..

బీసీల జోలికొస్తే తాటతీస్తాం..

బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్..

సమావేశంలో మాట్లాడుతున్న రాచాల యుగంధర్ గౌడ్

పెద్దమందడి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: పెద్దమందడి మండలంలో రౌడీ బ్రదర్స్ అరాచకాలు అడ్డుకుంటామని, ఇంకోసారి బీసీల జోలికొస్తే తాట తీస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ వెంకటస్వామి సాగర్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య వచ్చిన పెద్దమందడి మండలంలో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకలేని పరిస్థితి ఉందని, రౌడీ బ్రదర్స్ అరాచకాలతో సంవత్సరాల తరబడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారిపై పోలీసులు దృష్టి సారించి కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ స్థల వివాదం వెంటనే స్పందించి సర్వే అధికారులను పంపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ వెంకటస్వామి సాగర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం బీసీల హక్కులపై ఉద్యమిస్తూ, బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బీసీ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ ఇక్కడకు వచ్చి సమస్యపై గట్టిగా మాట్లాడి చొరవ తీసుకోవడం వల్లనే అధికారులు త్వరగా స్పందించి తమకు న్యాయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు స్వామి నాయుడు, నాగేష్, మనిగిళ్ల శివ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్లు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా చండి హోమం..

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రంలో సంవత్సరం పాటు అమావాస్య, పౌర్ణమి రోజులలో జరిగే చండి హోమంలో బాగంగా ఈ రోజు 7వ చండి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ అంబాత్రయా క్షేత్రఅధినేత దానిత అయిన శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశీస్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ అంబాత్రయా క్షేత్ర కమిటి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

డిఎస్పీ కిషన్‌కు ఘనసన్మానం..

దేవరకద్ర, ఎప్రిల్ 05 ప్రభాతవార్త: మహబూబ్‌నగర మాజీ డిఎస్పీ కిషన్‌కు మంగళవారం రాత్రి దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌కు చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు చందూగౌడ్ ఘనంగా సన్మానించారు. మాజీ డిఎస్పీ కిషన్ జన్మదినం సందర్భంగా ఈ సన్మానం చేశారు. అడ్డాకుల మండలం కందూర్ దేవాలయం వద్ద ఈ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

నవాబ్‌పేట, ఏప్రిల్ 05 ప్రభాతవార్త : మండలంలోని ఇప్పటూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తలారి రాములు (90) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన ఇ

కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- దేశంలో లేని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయి
- జిల్లా పార్టీ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని బీఆర్ఎస్‌పార్టీ జిల్లా పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలు అన్నారు. విపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడూ ధీటుగా ఎదుర్కొని వాటిని ధీటుగా తిప్పికొట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంకణబద్ధులై ఉండాలని వారు పిలుపునిచ్చారు. గడిచిన 8ఏళ్ళ కాలంలో తెలంగాణ ప్రగతిపథంలో దూసుకుపోతుందని, సాధించిన అభివృద్ధి, ప్రభుత్వంకు లభిస్తున్న ప్రజల మద్దతును చూసి జీర్ణించుకోలేని విపక్షాలు విషం చిమ్మే కార్యక్రమాలకు తెర లేపారని వారు దుయ్యబట్టారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ జిల్లా పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పట్నంమహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలతో పాటు పలు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ ఇంచార్జి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ పథకాలు చేరుతున్నాయని, ఇది ప్రజలకు మరింతగా వివరించేందుకు క్షేత్రస్థాయి నుండి పైక్యాడర్ వరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రతికార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందాలని రమణ పిలుపునిచ్చారు. పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీని భయపెట్టే కుట్రలకు తెర లేపిందని, ప్రజల మద్దతు బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఎవ్వరు ఏమీ చేయలేరన్నారు. అనంతరం మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లా డుతూ నాడు వైద్య శాఖ మంత్రిగా ఉన్న నేత ఇంజనీరింగ్ కళాశాల అమ్ముకున్నారని, ఎమ్మెల్యేగా ఉన్న నేను మెడికల్ కళాశాల తీసుకొచ్చానని తెలి పారు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా,ఇవ్వకున్న మెడికల్ కళాశాల కావాలని సీఎంను అడిగి తీసుకొచ్చానన్నారు. బిజేపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలకు ప్రయత్నించినా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌పార్టీ వాటిని సమర్థవంతంగా తిప్పికొడుతుందన్నారు. మారుమూల గ్రామాలలో మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయంటే అది ప్రభుత్వ కృషివల్లే సాధ్యమైందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం నేడు ఆశ యసాధన కోసం పరుగులు పెడుతూ అనతికాలంలోనే ఎంతో ప్రగతి సాధిస్తుందని ఆయన కొనియాడారు. తెలం గాణ సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో టిఆర్ఎస్‌పార్టీ జాతీయ రాజకీయా లలోకి ప్రవేశించిందని, దేశ రాజకీయాలలో బీఆర్ఎస్‌పార్టీ విజయం సాధించడం తథ్యమని పలువురు ధీమా చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కల్వకుర్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, లోకసభ సభ్యులు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని బీజేపీ సీనియర్ నాయకులు మొగిలి దుర్గప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అక్రమాలు, ప్రశ్న పత్రాల లీకేజీలతో రాష్ట్ర ప్రజల, యువకుల జీవితాలను నాశనం చేస్తుందని, బీఆర్ఎస్ నియంతృత్వ పాలన నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఒక రాజ్యాంగ బద్ధమైన పార్లమెంట్ సభ్యుడిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ కల్వకుర్తి బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్యాంసుందర్, పాలకుర్ల రవిగౌడ్,బృంగి వివేకానంద, పర్వతాలు, శ్రీశైలం, శ్రీను, పరుశరాములు, రాజేందర్‌రెడ్డి, సంపతి శేఖర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మహేష్, సుమన్, శ్రీకాంత్‌యాదవ్, కిరణ్‌రెడ్డి, నవీన్ తదితరులు ఉన్నారు.

నల్లమల్ల యువకుడికి సోషియాలజీ విభాగంలో డాక్టరేట్ పట్టా

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న ఇంతియాజ్ రహీం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్5 ప్రభాతవార్త: అచ్చంపేట పట్టణానికి చెందిన యువకుడు ఇంతియాజ్ రహీం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఇంతియాజ్ రహీం ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ డాక్టర్ భీవనేని రామ్ షెపర్డ్ నేతృత్వంలో తెలంగాణలో ముస్లిం బాలికల సామాజిక మరియు విద్యా స్థితిగతులు, సామాజిక శాస్త్ర విభాగంలో అధ్యాయనంపై తన పరిశోధన చేసి థిసిస్ సమర్పించారు. మంగళవారం ఉస్మానియా విశ్వ విద్యాలయం సోషియాలజీ విభాగం తరుపున ఇంతియాజ్ రహీంకు డాక్టరేట్ అవార్డును అందించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన రహీమ్‌ను మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు అచ్చంపేట వాసులు అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ధరూర్,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పర్యటనలో భాగంగా ధరూర్ మండల కేంద్రానికి సంబంధించిన లబిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతులమీదుగా శ్రీనివాసులు తండ్రి బ్యూటీ ఆసుపత్రిలో హనుమంతు చికిత్స నిమిత్తం 20 వేల చెక్కును, సరోజ భర్త చిన్న వెంకటన్న చికిత్స నిమిత్తం రూ.18500ల చెక్కును సరోజ భర్త రూ.18 500 చెక్కును సవారమ్మ భర్త తిమ్మన్నకు 16500ల చెక్కులనుఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, మండల రైతుబంధు సమితి అధ్య క్షుడు ఈశ్వరయ్య,సర్పంచ్ పద్మ, మండల మహిళా అధ్యక్షురాలుసుజాత, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు స్వస్తి పలకాలి

◆ టీసేవ్ కార్యక్రమంలో మండడి సరోజ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: హైదరాబాద్ (లోటస్ పాండ్) వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిర్వహిస్తున్న టిసేవ్ కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం కో ఆర్డినేటర్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు మందడి సరోజ్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది నీరు,నిధులు, నియామకాల కోసమని,కాని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కెసిఆర్‌కి వాళ్ల కుటుంబాలకు మాత్రమే నిధులు, పెద్ద పెద్ద మంత్రి పదవులు వచ్చాయని ఆరోపించారు. నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉందని, కెసిఆర్ నియంతృత్వ పాలనకు స్వస్తి పలుకుతూ రాజన్న రాజ్యం మళ్లీ రావాలని,షర్మిల నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా వివిధ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

మహ్మదాబాద్,ఏప్రిల్ 05 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు బుధవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన మహ్మదాబాద్ పోలీసులు ఈ సందర్భంగా మహ్మదాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు కురువ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేపర్ లీకేజీ దేశంలో ప్రతిపక్ష పార్టీలకు ప్యాకేజీ ప్రజల్లోకి తీసుకెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను తెలంగాణ వ్యాప్తంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు ఏంటో అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా లీకేజీపై దర్యాప్తు చేయకుండా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం మరో ఎమర్జెన్సీలా ఉందన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శిలు మూస నరసింహా,కాశినాథ్, కావటి నర్సింలు, రవిందర్‌రెడ్డి, అనంత్,ఆంజనేయులు,రాములు, బిజెవైఎం మండల అధ్యక్షులు శ్రీను, పవన్, గుణశేఖర్ ఉన్నారు.

నూతన ఎస్పీ కార్యాలయ భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి

◆ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

కలెక్టర్, ఎస్పీలతో కలిసి నూతన ఎస్పీ కార్యాలయాన్ని సందర్శిస్తున్న మంత్రి

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: నూతనంగా నిర్మిస్తున్న ఎస్పీ కార్యాలయ భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తిలో నూతనంగా నిర్మిస్తునన్న ఎస్పీ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి త్వరలో ప్రారం భించేందుకు గాను అవసరమైన చర్యలు చేపట్టాలని, తుది దశ పనులు వెంటనే పూర్తి చేయాలని కాట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ రక్షిత కెమూర్తి, ఏఎస్పీ షాకీర్‌హుస్సేన్,డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట చైర్మెన్ రమేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం బుద్దారం గ్రామ సభ్యుడు తోళ్ల శ్రీహరి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మంజూరు చేసింది. ఆ చెక్కును బుధవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మృతుని తండ్రి వెంకటయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.ఎరెహమాన్, మండల అధ్యక్షుడు కోదండం, జడ్పీటీసీ మందా భార్గవి కోటీశ్వర్‌రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు ఎస్.శ్రావణ్ కుమార్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు బిళ్లకంటూ రాజు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మత్స్యశాఖ గ్రామ సంఘం అధ్యక్షుడు ఏషమోని శేఖర్, మద్దిలేటి, రవి, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మూడోసారి కూడా కెసిఆర్ సీఎం కావడం ఖాయం

- ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి
- ప్రతిపక్ష పుకార్లను తిప్పికొట్టాలి
- ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇంఛార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్రావు
- కార్యకర్తలే నా బలం.. బలగం : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూర్,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మండల కేంద్రం జాంపల్లి సమీపంలో భీంరెడ్డి మిల్లు దగ్గర ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరాగా ముఖ్య అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవిందర్‌రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు, జిల్లా ఇంఛార్జికి వైస్ ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు డిఆర్. విజయ్‌కుమార్,యూత్ సభ్యులు,శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఘనంగా స్వాగతం పలికారు. ఆత్మీయ సమ్మేళన సభా ప్రాంగణంలో డా. బాబుజగ్జీవన్‌రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అర్పించిన ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైన సందర్భంగా గొల్ల కురుమ సోదరులు ఎమ్మెల్యేకు గొర్రెపిల్లను బహూకరించారు. జిల్లా ఇంఛార్జి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి రోల్ మోడల్‌గా ఉందని ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్రాన్ని ప్రతిపక్ష పార్టీలు కుట్రలు, కుతంత్రాలతో ప్రజల మధ్య వైశాల్యాలు సృష్టించేందుకు సిద్ధమయ్యాయని నాయకులు, పార్టీ కార్యకర్తలు ప్రతిపక్షాల కుట్రలు తిప్పికొట్టేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో రానున్న ఎన్నికల్లో మరోసారి గులాబీ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. గద్వాలలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు ఎమ్మెల్యేను గులాబీ పార్టీ బంధు బలగమంతా అండగా ఉండి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కార్యకర్తలను ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కెసిఆర్ నేతృత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలు అమలు ప్రవేశపెట్టడం జరిగింది. కెసిఆర్ సంక్షేమ పథకాలను నేరుగా ప్రతి ఒక్కరికి లబ్ది పొందే విధంగా ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది. పార్టీలకతీతంగా అందరికి సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని గర్వంగా తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్‌కిట్టు వంటి నగదు బదిలీ పథకాలతోపాటు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు, మన ఊరు మనబడి గద్వాల మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్,మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, స్థానిక సర్పంచ్ పద్మ, వివిధ సర్పంచ్‌లు,ఎంపిటిసి, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆంజనేయులు, మండల కో ఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌నాయుడు, సర్వారెడ్డి, డిఆర్ శ్రీధర్, శ్రీరాములు, బండ్లవిజయరెడ్డి,రంగస్వామి,భీంరెడ్డి,రాఘవేందర్‌రెడ్డి, ఆనంద్, చక్రధర్‌రెడ్డి, కురుమన్న, అబ్రహం, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు జాంపల్లి భరత్‌రెడ్డి, కృష్ణరెడ్డి,నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

- బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

వనపర్తి టౌన్,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: ఈనెల 9న వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరగనున్న బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రలకు పిలుపునిచ్చారు. బుధవారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అచలపక్ష రాజకీయ పార్టీల నాయకులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బీసీలపై దాడులు ఎక్కువ య్యాయని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించి వేధించడం ప్యాషన్‌గా మారిందని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ జెండాలు మోసే కార్యకర్తలుగా, జిందాబాద్ లు కొట్టే కూలీలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రశాంతంగా ఉన్న వనపర్తిని నేడు ప్యాక్షన్ పర్తిగా మార్చారని, బీసీల ఆత్మగౌరవ సభ ద్వారా నియంత ఆగడాలకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్‌తో పాటు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, బీసీ సంఘాల నాయకులు, బీసీ కులాల నాయకులు, ఉద్యోగులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష రాజకీయ పార్టీల నాయకులు గొల్ల వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, బి.కృష్ణ, వనపర్తి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ, కౌన్సిలర్ బ్రహ్మచారి, డి.నారాయణ, అక్కల రామన్ గౌడ్, నందిమల్ల అశోక్, సతీష్ యాదవ్, పెద్దమారు రాజు, ప్రవీణ్, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహీందర్ నాయుడు, శేఖర్‌గౌడ్, స్వామి నాయుడు, గంధం సుమన్ పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలకు రూ.25వేల ఆర్థిక సాయం చేసిన సర్పంచ్



ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: మండల కేంద్రంలో నేడు జరగబోయే గంగపుత్ర కాలనీ హనుమాన్ దేవాలయంలో జరిగే హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచ్ వెంకటరమణ తన ఇంటి దగ్గరకు వచ్చిన గంగపుత్ర సంఘం యువకులకు హనుమాన్ జయంతి ఉత్సవాల నిమిత్తం రూ.25వేల ఆర్థిక సహాయం చేశారు. హనుమాన్ జయంతి ర్యాలీని అంగరంగ వైభవంగా జరగాలని సూచించారు. ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్‌ను గంగపుత్ర సంఘం యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెస్త గోపాల్, శంకర్‌చ నరేందర్, బురాన్, శ్రీనివాసులు,విష్ణు, అమరేందర్, గోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ జయంతి

చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానం

దేవరకద్ర,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: జిల్లాలో గురువారం జరిగే హనుమాన్ జయంతి వేడుకలకు ఆంజనేయస్వామి దేవాలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో ప్రతి ఏడాది ఈ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించడానికి ఆయా గ్రామాలలోని ఆంజనేయస్వామి దేవస్థానం నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పవిత్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా శోభాయాత్రలను కూడ నిర్వహించనున్నారు. జిల్లాలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పవిత్రఘట్టాన్ని కన్నులపండువలా నిర్వహిస్తారు. ఈ క్రతువును కనులారా తిలకించడానికి ఆయా గ్రామాలలో భక్తులు ఆంజనేయస్వామి దేవాలయాలకు అధికసంఖ్యలో తరలివస్తారు. ప్రత్యేక పూజలని నిర్వహిస్తారు. దీంతో జిల్లాలోని ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి.

నేడు చిన్నరాజమూర్‌లో హనుమాన్‌జయంతి వేడుకలు: దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లో గురువారం హనుమాన్‌జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది దేవస్థానంలో హనుమాన్‌జయంతి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వేడుకల రోజు ముందుగా దేవస్థానంలో స్వామి వారి సన్నిధిలో ఉదయం 8.30లకు పంచామృతాభిషేకం కార్యక్రమంలో వేడుకలకు శ్రీకారం చుడతారు. అలాగే మహాలంకరణ,రాత్రికి స్వామి వారిపల్లకిసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు.

నేడు దేవరకద్రలో శోభాయాత్ర: దేవరకద్రలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలక సందర్భంగా శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం అక్కడి నుండే ఈ శోభాయాత్ర ప్రారంభం కానుంది. తీగలప్పకట్ట,హరిజనవాడ,కుర్వగేరి,పాస్టఆఫీస్,కొత్తబస్టాండు,మార్కెట్‌యార్డుల మీదుగా ఈ శోభాయాత్ర తిరిగి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి చేరుకొంటుంది.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టు చేయడం సరికాదు

పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు

ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్టుకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం స్థానిక బస్టాండ్ ఆవరణలో చేపట్టారు. బుచ్చిబాబుగౌడ్ మాట్లాడుతూ అర్ధరాత్రి అరెస్టులు కేసీఆర్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని అన్నారు. ప్రశ్నించే గొంతును అణచివేసే కుట్ర ఇది అని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని కేసీఆర్‌కు కూడా ఇదేగతి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎస్సై శ్రీహరి నిరసన చేస్తున్న బీజేపీ నాయకులను అదుపులోకి తీసు

కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి పట్టుగొమ్మలు

●ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

లింగాల,ఏప్రిల్5 ప్రభాతవార్త: కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేస్తూ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు.బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో ఒకచోట మనస్సు విప్పి మాట్లాడు కోవడంతో పాటు సామూహిక భోజనం చేయడమే ఆత్మీయ సమ్మేళనం లక్ష్యమన్నారు. మండల కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరు కాగా మహిళలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్‌లు ఎన్ని కుట్ర రాజకీయాలు చేసిన వారి ఆటలు సాగవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విపక్షాల కుట్రలకు అడ్డుకట్ట వేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ ఫలాలుచేసి దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ అగ్రగామిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధీర్‌గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, జిల్లా కెటి తిరుపతయ్య,మాజీ ఎంపిపి జగపతిరావు, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, బళ్లారి నాగేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సింగిల్‌విండో డైరెక్టర్లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి: మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వాహకులకు శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంతంగా జరుపుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల శాఖ సూచనలు జారీ చేసింది. ఈ మేరకు బుధవారం ఎస్పీ నరసింహ పలు సూచనలను, నిబంధనలను జారీ చేశారు. నిర్వాహకులకు శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా సహకరించాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. శోభాయాత్రలో ప్రజల భద్రతలకు హాని కలిగించే ఫ్లయింగ్ కెమెరా, డ్రోన్‌లు, హాట్ ఎయిర్ బెలూన్‌లను ఉపయోగించకూడదని, శోభాయాత్ర రహదారి ఎడమవైపున ఉంచాలని, పోలీసులు అనుమతించిన మార్గంలో ఊరేగింపు సాగాలని దారిలో ప్రసంగాలు చేయవద్దని సూచించారు.శోభాయాత్రలో డిజెలు, మొబైల్ మైకులు,లౌడ్‌స్పీకర్లు,బాణాసంచా పేల్చడం చేయరాదన్నారు. ఇతర మతస్తులు మనోభావాలను దెబ్బతీసే రెచ్చగొట్టే బ్యానర్లు, ప్లకార్డులు ఊరేగింపులో ఏర్పాటు చేయకూడదు లేదా ప్రదర్శించకూడదని పోలీసులకు నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

వివిధ గ్రామాల్లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆల

అడ్డాకుల,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన, భూమిపూజ చేశారు. రాచాల గ్రామం నుండి హైవే 44వరకు రెండు కోట్ల 40లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. గుడిబండ గ్రామంలో రూ.20లక్షల నిధులతో నూతన గ్రామపంచాయితీకి భూమిపూజ, తిమ్మాయిపల్లి తాండాలో రూ.20లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయితీ భూమిపూజ, కందూరు గ్రామంలో రూ.10లక్షల నిధులతో యాదవ కమ్యూనిటీహాల్ భవనం ప్రారంభోత్సవం, కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పెళ్లి అయిన ప్రతి ఆడపడుచు కేసీఆర్ కి రుణపడి ఉన్నామని, ఇప్పుడు పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలను నమ్మి మోసపోవద్దని కేసీఆర్ ఉన్నంతవరకు రైతుభీమా, రైతు బంధు, కేసీఆర్ కిట్టు, 24గంటల ఉచిత కరెంటు, గొర్రెల పంపిణీ, ఆసరా పెన్షన్లు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి,అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు జయన్న గౌడ్, ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బాలరాజు, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ జయంతి

కొత్తకోట,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో శ్రీకృష్ణ బాలబ్రహ్మేంద్ర ఆశ్రమంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు బ్రహ్మయ్యచారి తెలిపారు. వేకువజామున సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పత్రపూజ, వనమాల, అష్టోత్తర పూజ, హనుమాత హోమం, ఆంజనేయ వ్రతం నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామి వారికి పల్లకిసేవ నిర్వహించనున్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

ఇటిక్యాల,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్ష పత్రాల లీకు కేసులో మంగళవారం అర్ధరాత్రి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎంపి బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మండల బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టేందుకు పిలుపునివ్వగా ముందస్తుగా ఇటిక్యాల ఎస్సై కోదండపురం పోలీసులు బిజెపి కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నాయని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రభుత్వంపై ప్రశ్నిస్తున్న ఎంపి బండి సంజయ్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వెంటనే ఎంపి బండి సంజయ్‌ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ముందస్తుగా అరెస్టయిన వారిలో నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, దశరథం సాగర్, సంపత్‌కుమార్, రాజేష్, శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు : జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు

మక్తల్,ఏప్రిల్ 5 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 71 హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర సంబంధించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. సిసి కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో రూమర్లు పోస్టు చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. సామాజిక మధ్యమాల్లో ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసిన ఒకరిని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచి ర్యాలీ జరిగే సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర జరిగే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రజలకుఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, పికెట్స్, పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. హనుమాన్‌జయంతిర్యాలీ నిర్వహించే సమయంలో యువకులు సంయమనం పాటించాలని పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

నేడు వీరహనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర

మక్తల్,ఏప్రిల్ 5 ప్రభాతవార్త : విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 4.30 గం.లకు స్థానిక మక్తల్ పట్టణంలోని ఛత్రపతినగర్ శివాలయం నుండి వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర ప్రారంభమవుతుంది. శోభాయాత్ర మక్తల్ పట్టణంలోని ఛత్రపతి నగర్ శివాలయం నుండి యాదవ్‌నగర్, కుర్వవీధి, బ్రాహ్మణవాడి, వాకిటి వీధి, పాతబజార్, గాంధిచౌక్, ఆజాద్‌నగర్ మీదుగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామిదేవాలయానికిచేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వివిధ ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దాం..!

●ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: మనిషిని మనిషిగా సమానత్వ భావంతో చూడాలన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని డీసీసీ జనరల్ సెక్రటరి అర్థం రవి అన్నారు. బుధవారం ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన దేశంలో ఇంకా పలు చోట్ల అసమానత్వం కనబడుతోందని, వ్యతాసాలు లేని సమాజాన్ని, మనిషిని మనిషిగా చూడాలనే సదాశయంతో మంచి గొప్ప సందేశమిచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇప్పటి తరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ద్వారా పైకి వచ్చిన వారు బడుగు, బలహీన వర్గాల్లో ఉన్న పేదలు, నిరుపేదలను పైకి తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.కార్యక్రమంలో నాయకులుపాండు,లక్ష్మయ్య, నిజామొద్దిన్; సుల్తాన్, సురేంద్ర, వెంకటేష్, సుబ్బయ్య, అర్జునయ్య, చంటి, సత్యం తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో: కులరహిత సమాజం కోసం పాటు పడిన బడుగు, బలహీన వర్గాల నేత, దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాటడిన ఆదర్శనేత, సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్పవ్యక్తి, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు.దళిత అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని, ఆయన పోరాట పటిమను నేటి యువత స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్,నాయకులు పర్శపాకుల శేఖర్, సైదులుయాదవ్, ఆంజనేయులు యాదవ్, కరుణ్, గురుమూర్తి, పరుశరాములు ఉన్నారు.

పంజుగులలో: అణగారిన వర్గాల అభ్యుదయానికి ఎంతో కృషి చేసిన గొప్ప మేధావిడాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో దారమోని గణేష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉత్తేజం, మచ్చలేని నిస్వార్థ నాయకుడిగా భారతవనిలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు. అదే విధంగా కల్వకుర్తి మండలంతర్నికల్ గ్రామంలో టీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాళ్ల సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కానుగుల గణేష్,రూపాంజలి,సల్మాన్, పరమేష్, జైనాభి, చైతన్య, శ్రావణి, మహేష్, సురేష్, రాంబాబు తదితరులు ఉన్నారు.

వెల్దండలో: అంటరానితనం, కుల వివక్షను పారద్రోలేందుకు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ నిరంతరం పోరాడారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన గల అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జీవితం తెరిచిన పుస్తకమని, ఆయన ఆశయాలను, కలలను సాకరించేందుకు కృషి చేయాలన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. దళిత అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, మాదిగల ఐక్య వేధిక అధ్యక్షులు మీసాల అంజయ్య,ఉప సర్పంచ్‌నిరంజన్, జంగ య్య, పుల్లయ్య, జనార్ధన్,ఈశ్వర్, అశోక్,అంజయ్య, జూలూరి బాలస్వామి, శశికుమార్, జగన్, రాముతో పాటు తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని సేవలు చేశారని అనగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన భారత అమూల్యరత్న అని గుర్తు చేశారు. భారత పార్లమెంట్‌లో 40ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా సేవలందించాడనిఅన్నారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్‌లీగ్ అనే సంస్థనుస్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించిన వీరుడు అని ఆయన సేవలను కొనియాడారు.మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్,వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, పల్నాటి శ్రీనివాసులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

అమరచింత,ఏప్రిల్5 ప్రభాతవార్త: డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, కెవిపిఎస్, డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ లో డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అమరచింత మున్సిపల్ ఛైర్‌పర్సన్ వి.మంగమ్మ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, కె.జి.మహిందర్‌రెడ్డి, శ్యామ్ సుందర్, విజయ్, డీహెచ్‌పీఎస్ నాయకులు మశప్ప, ఎ.రవీందర్ లు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యనరకమంలో వైఎస్ఆర్ టీపీ నాయకులు సైకిల్ కురుమన్న, దుబాయ్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్,ఏప్రిల్5 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ తరుపున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షుడు కడమంచి శేఖర్ మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్ర పమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త, వెనకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంట్ లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉపప్రధానిగా కూడా పని చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోల వెంకటేష్, అంబేద్కర్ కమిటీ చైర్మెన్ లక్ష్మయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరివాటి శ్రీనివాసులు, ఎడవల్లి భాస్కర్,అశ్వ వెంకటేష్, సిరివాటి శంకర్, కొండపల్లి రోశయ్య, సిరివాటి మల్లేష్, పొన్నగంటి ధర్మేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు అక్తర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట రవి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మద్ మియా, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, మాజీ కౌన్సిలర్ వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాన్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేనాచారి, జానంపేట నాగరాజు, అబ్దుల్లా విజయ్ కుమార్, గంధం లక్ష్మయ్య, నాగన్న, వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు నాగార్జున, రవి సాగర్, మలిరెడ్డి నరేందర్ కుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురం,ఏప్రిల్5 ప్రభాతవార్త: స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తహసిల్దార్ అబ్రహం లింకన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ ఉపప్రధానికగా ఎన్నో సేవలు అందించారని, ఆయన ఆశయాలను యువత ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గడ్డం శివ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు, ఆర్ఐ రాధాకృష్ణ పాల్గొన్నారు.

వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 05 ప్రభాతవార్త: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఏఎస్పీ షాకీర్ హుస్సేన్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్ర పమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త, వెనకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంట్ లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉపప్రధానిగా కూడా పని చేశారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ రాజకీయా జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు.విద్యా వేత్తగా మచ్చలేని నిస్వార్ద నాయకునిగా కరువు కోరల్లో చిక్కిన భారతావని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. భారత సేపకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ ఇబ్బంది, ఫింగర్ ప్రింట్ బ్యూరో సిబ్బంది, కమ్యూనికేషన్ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పెబ్బేరు,ఏప్రిల్5 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి నాథ్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులరహిత సమాజం, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత అని కొనియాడారు. జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రె స్వామి, కమీషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, చిన్నఎల్లారెడ్డి, గోపిబాబు,పట్టణ నాయకులుమేకలఎల్లయ్య, వెంకటరాములు, సత్య నారాయణ, శివశంకర్, మేనేజర్ గణేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల,ఏప్రిల్ 05 ప్రభాతవార్త : భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఢిల్లీ అధికార ప్రతినిధి,మాజీ ఎంపి మంద జగన్నాథం నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని డా. బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా సమతావాదిగా దేశానికి ఆయన విశిష్ట సేవలు అందించాలని గుర్తు చేశారు. అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాది ఇంఛార్జి మంద శ్రీనాథ్, సర్పంచ్‌లు వీరన్న, ఈదన్న, రామ్‌రెడ్డి, బొట్టు వీరన్న, బషీర్‌మియా, బీచుపల్లి ఏకాంత్, రఘు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి

దేశంలో కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారు: షాబాద్ గ్రామ ఆత్మీయ సమ్మేళనంలో ఇంఛార్జ్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవిందర్‌రావు, ఢిల్లీ అధికార ప్రతినిధి మంద, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహం

ఇటిక్యాల,ఏప్రిల్ 05 ప్రభాతవార్త : దేశంలో రానున్న రోజులలో తెలంగాణ ముఖ్యమంత్రికెసిఆర్ పాలన కావాలనిఆ రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారని 9 ఏళ్లలో తెలంగా ఆయా రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించి మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉందని రైతులకు పుష్కలంగా సాగునీరు, 24 గంటల పాటు విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని ఇటిక్యాల మండలానికి ఇప్పటివరకు ఆయా పథకాల కోసం 233 కోట్ల 57 లక్షల రూపాయలు రైతులకు ప్రజలకు మహిళలకు అందించడం జరిగిందని, అదే విధంగా ప్రస్తుతము బిజెపి పాలిత రాష్ట్రాల నుండి మన పాలమూరు జిల్లాకు వలస కూలీలు వస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్ర